

ఎమ్మెల్యేగా విజయం సాధించిన సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు గుయ్యని సామయ్య, రాచులూరు సర్పంచ్ శ్రీనివాస చారి, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య. – కందుకూరు, డిసెంబర్ 8



మిర్యాలగూడెం ఎమ్మెల్యేగా గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దేప ఫౌండేషన్ చైర్మన్ దేప భాస్కర్‌రెడ్డి, సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు. – ఆర్కేపురం, డిసెంబర్ 8



తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి మొదటి సంతకం ఆరు గ్యారెంటీలపై చేయడంతో ఆ పార్టీ నాయకులు నేదునూరు గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు అఫ్జల్ బేగం, నాయకులు సంజీవ, పెంటయ్య, యాదయ్య, మహేందర్, దర్శన్, సుధాకర్, పాండురంగారెడ్డి, యంజాల్‌రెడ్డి, పాషా, మిష్కిన్, మైసయ్య తదితరులు. – కందుఉకూరు. డిసెంబర్ 8

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నాగేశ్, తదితరులు

ఆర్కేపురం, డిసెంబర్ 8 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కోలుకోవాలని శుక్రవారం బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గౌడుగు శ్రీనివాస్‌ముదిరాజ్, సిద్ద గోని వెంకటేశ్‌గౌడ్, మురళీధర్‌రెడ్డి, వల్లూరి రమేశ్, కంచర్ల శేఖర్, ముచింతల జగన్, బాలుశ్రీ, మహేందర్‌రెడ్డి, శ్రీరాములు, పబ్బు శేఖర్, రూపేశ్ తదితరులు ఉన్నారు.

## 108,102 అంబులెన్స్‌ల తనిఖీ

కందుకూరు, డిసెంబర్ 8: కందుకూరు మండల కేంద్రంలో 108,102 అంబులెన్స్‌లను రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ వసంత్ తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని ఆక్సిజన్ సరఫరా, రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించాలని సూచించారు. పైలెట్ యాదయ్య, పరశురాములు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, డిసెంబర్ 8 : అల్కాపురి కాలనీ, స్వాతి రెసిడెన్సీ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. అల్కాపురి కాలనీ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అల్కాపురి, స్నేహపురి కాలనీ, ఆర్కేపురం పరిసర ప్రాంతాలు. స్వాతి రెసిడెన్సీ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4గంటల వరకు సీఎస్ఆర్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, వీరన్నగుట్ట, అంజలి రెసిడెన్సీ, హత్తిగూడ, శ్రీరామ్‌నగర్ కాలనీ, శివం హిల్స్, రాజరాజేశ్వరి కాలనీ, పవనగిరి కాలనీ పరిసర ప్రాంతాలు.

# బస్‌స్టాపులు ఆక్రమణ.. ప్రయాణికుల ఇక్కట్లు

- యథేచ్ఛగా కొనసాగుతున్న వ్యాపారాలు
- చోద్యం చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు



లెక్చరర్స్ కాలనీ బస్‌స్టాండ్‌ను ఆక్రమించి నిర్వహిస్తున్న పండ్ల వ్యాపారులు

హయత్‌నగర్, డిసెంబర్ 8: అసలే రద్దీగా ఉండే విజయవాడ జాతీయ రహదారి., అపైగా ముమ్మరంగా సాగుతున్న రోడ్డు వెడల్పు పనులు., ప్రధాన రోడ్డుపై ఇరువైపులా వ్యాపారాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇరుకుగా ఉన్న రోడ్డుపై వాహనదారులు పడరాని పాట్లు పడుతున్నారు. కొద్ది దూరం వెళ్లాలంటేనే గంటల వ్యవధి ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోవాల్సిన దుస్థితి దాపురించింది. వివరాల్లో వెళ్తే.., వనస్థలిపురం నుంచి హయత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిత్యం ఇదే రోడ్డులో వేలాది వాహనాలు ఏపీ నుంచి తెలంగాణకు రాకపోకలు సాగిస్తుంటాయి. కాగా వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, లక్ష్మారెడ్డి పాలెం నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా వ్యాపారులు ఆక్రమణలకు పాల్పడుతుండటంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నమవుతోంది. ఇదే రోడ్డులో నిత్యం ట్రాఫిక్ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ ట్రాఫిక్ జామ్ నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**బస్‌స్టాపులు ఆక్రమణ.. ప్రయాణికుల ఇబ్బందులు**

వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట లక్ష్మారెడ్డి పాలెం ప్రాంతాల్లో పలుచోట్ల ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్‌స్టాపుల్లో సైతం చిరువ్యాపారులు ఆక్రమించి యథేచ్ఛగా దందాను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో కూడా టిఫిన్ సెంటర్ వాహనాలు నిలుపుతుండటంతో ప్రయాణికులు ఎటువెళ్లాలో తెలియక ఇబ్బందులకు గురవుతున్నారు. హయత్‌నగర్ బస్‌స్టాండ్ వద్ద జాతీయ రహదారిపైనే ప్రైవేట్ వాహనాలు నిలుపుతుండడంతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. పక్కనే ఉంటున్న పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బేజారెత్తుతున్న వాహనదారులు, ప్రయాణికులు..**

హైదరాబాద్ నుంచి చౌటుప్పల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు ఆయా ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌ల్లో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనున్న పండ్లు, తోపుడు బండ్లను తొలగింపునకు చర్యలు చేపడితే వాహనాల రాకపోకలకు సులువుగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ట్రాఫిక్ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### "యూటర్న్"ల వద్దనే పండ్ల బండ్లు..



వనస్థలిపురం నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వరకు యూటర్న్‌ల వద్ద కూడా తోపుడు, పండ్ల బండ్ల వ్యాపారులు నిలుపుతుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలుగుతుంది. నిత్యం హయత్‌నగర్ బస్‌స్టాండ్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ట్రాఫిక్, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ట్రాఫిక్ జామ్ సమస్యను పరిష్కరించాలి.

– ఏర్పుల దేవ ప్రసన్నకుమార్, హయత్‌నగర్

# ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలి



కార్తిక మాసం వన భోజనాలకు హాజరైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, డిసెంబర్ 8 : ఆర్కేపురం డివిజన్‌లోని ఇన్‌కం టాక్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కార్తిక మాసంలో భాగంగా అశ్వత లక్ష్మీనారాయణ స్వరూపం రావి చెట్టు వేప చెట్టుకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, కాలనీ అధ్యక్షుడు రాజా రామారావు హాజరయ్యారు. అనంతరం వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ సొసైటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉమెన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, వైస్ ప్రెసిడెంట్ నీలిమ, సెక్రటరీ రాధ, రామస్వామి, వెంకటరమణ, మునిపల్లె శ్రీనివాస్, ఉదయభాను, భాస్కర్, రామ్మోహన్, సాంబశివరావు, ఉషా తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు



కార్తిక మాసం వన భోజనాలకు హాజరైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 8: దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీర్‌పేట్ గ్రామంలో జరిగిన పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్వ శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీ కుమారి రాయప్ప, ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్‌పటేల్, దేవాలయ చైర్మన్ ఆవుల రమేశ్, డైరెక్టర్ దేవారం, ఆవుల నర్సింహ, పెంటల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

- 3.2 కిలోల గంజాయి స్వాధీనం

బడంగ్‌పేట, డిసెంబర్ 8: గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ బద్యా నాయక్ కథనం ప్రకారం.. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమలనగర్‌లో గంజాయి విక్రయిస్తున్నట్లు మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ పోలీసులకు ముందస్తు సమాచారం రావడంతో దాడులు చేసి వైజాగ్‌కు చెందిన రాగుళ్ల శ్రీకాంత్(28), రాజును అదుపులోకి తీసుకొని మీర్‌పేట పోలీస్‌లకు అప్పగించారు. వైజాక్ నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. మొత్తం 3.2కిలోల గంజాయి, హోండా యాక్టీవా, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## పెండ్లి చేసుకుంటానని మోసం.. రిమాండ్

బడంగ్‌పేట, డిసెంబర్ 8: ప్రేమించి పెండ్లి చేసుకుంటానని ఓ అమ్మాయిని మోసం చేసిన యువకుడిని మీర్‌పేట పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీఐ వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం.. బడంగ్‌ట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్‌కు చెందిన 22 సంవత్సరాల అమ్మాయిని సుల్తాన్‌పూర్‌కు చెందిన వేణుగోపాల్ ప్రేమించి పెండ్లి చేసుకుంటానని కొన్నేండ్లుగా నమ్మించి లోబర్చుకున్నాడు. తీరా పెండ్లి చేసుకొమ్మని పట్టుబట్టడంతో తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో అమ్మాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Mudunuri Narsa Raju S/o. Late M. Jagga Raju, Aged about 72 years, Occ: Pensioner, R/o. H.No. 9-6-115, Durga Bhavani Nagar, Road No.7, Santoshnagar, MPS Building, Champapet, Saroornagar, R.R. District, 500 079, T.S. (Aadhar No.5807 9026 8605) was in the custody of the original Registered Sale Deed bearing Doc. No. 9802/1993 in respect of Plot bearing No. 178, admeasuring 267 Sq.yards, in Sy.No. 237, 243, 244, situated at Injapur Village, Abdullapurmet Mandal, (Old Hayathnagar Mandal), R.R. District, T.S. 501 510 with the boundaries NORTH: 30' Road, SOUTH: Plot No. 167, EAST: Plot No. 177, WEST: Plot No. 179 and he has lost the above Original Sale Deed Document while shifting his house from DB Nagar to L.B. Nagar (which stands on the name of my client) my client has lodged a complaint before Kanchanbagh Police Station, Hyderabad through meeseva to that effect Kanchanbagh Police Station issued Certificate No. 152025012315095062O2.
If any person or person(s) who came across the custody of the above said Original Registered Documents be pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- M. RAJENDER REDDY**,Advocate
Flat No.206, Kakatiya Apartments, Road No. 2,
Habsiguda, Hyderabad-07 Ph.No.7207104959